## సమావేశం

భరోసా నిర్వాహక కమిటీ సమావేశం గురువారం హైదరాబాద్‌లోని హోం మంత్రి కార్యాలయంలో మహమూద్ అలీ అధ్యక్షతన జరిగింది. డిజిపి మహేందర్ రెడ్డి, సీనియర్ ఐపిఎస్‌లు జితేందర్, స్వాతిలక్రా,రవిగుప్త,అంజనీకుమార్, తదితరులు హాజరయ్యారు.





## న్యాయవాదుల నిరసన

ఎన్ఆర్‌సి,సిఎఎకు నిరసనగా గురువారం తెలంగాణ హైకోర్టు ప్రాంగణంలో అడ్వకేట్ల ర్యాలీ నిర్వహించేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు వారిని అడ్డుకుని అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు. వెంటనే కేంద్రం సిఎఎ ఉపసంహరించుకోవాలని అడ్వకేట్లు నినాదాలు చేశారు.

## మిర్చి ధర పతనంపై రైతుల ఆవేదన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరుసగా మిర్చి ధర పతనమవుతుండటంపై రైతులు భగ్గుమన్నారు. ధర భారీగా తగ్గించడంతోపాటు జెండా పాట రూ.15వేలు చూపించి కూడా 11 వేలకే కొనుగోలు చేయడంపై గురువారం ఖమ్మం మార్కెట్ గేటు ఎదుట ఆందోళనకు దిగారు. ఖమ్మం మార్కెట్‌కు సుమారు 10వేల మిర్చి బస్తాలు రాగా, వ్యాపారులు జెండాపాట రూ.15వేలుగా నిర్ధారించడంతో రైతులు ఒప్పుకోలేదు. ఆందోళన విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మెన్ మద్దినేని వెంకట రమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఆర్.సంతోష్‌కుమార్, పోలీసులు రైతులను ఒప్పించే ప్రయత్నం చేశారు. చేసేదేమీ లేక రైతులు అయిన కాడికి అమ్ముకుని ఇంటిదారి పట్టారు. జెండాపాట రూ.15వేలు చూపినా క్వింటా రూ.11వేలకే కొనుగోలు చేశారు.

# బడ్జెట్ లెక్కలు మంత్రులకు తెల్వదు

- కర్త,కర్మ,క్రియ ఆ ముగ్గురే...
- బడ్జెట్ కసరత్తులో సిఎం,సీఎస్,ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి
- గత సాంప్రదాయాలకు సర్కారు తిలోదకాలు
- పారదర్శకతకు పాతర
- శాఖలతో సమాలోచనలు, చర్చలు నామ్‌కే వాస్తే...
- కేటాయింపులపై మంత్రుల అభిప్రాయాలకు నో ఛాన్స్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విడుదల చేసే జీవోల విషయంలోనూ, తీసుకోబోయే నిర్ణయాల్లోనూ అత్యంత గోప్యతను పాటిస్తున్న టీఆర్ఎస్ సర్కారు.. ఆఖరుకు రాష్ట్ర ప్రజలకు అత్యంత ముఖ్యమైన బడ్జెట్ అంశంలోనూ అదే విధమైన వైఖరిని ప్రదర్శిస్తున్నది. వాస్తవానికి వార్షిక పద్దులోని అంకెలు, సంఖ్యలు, గణాంకాలు లీకు కాకుండా ఆయా ప్రభుత్వాలు జాగ్రత్త పడుతుండటం సాధారణమే. కానీ బడ్జెట్ రూపకల్పన ప్రక్రియలో మాత్రం వివిధ శాఖల మంత్రులు, ముఖ్య కార్యదర్శులను భాగస్వాములను చేయటం పరిపాటి. వారితో నాలుగైదుసార్లు చర్చలు, సమాలోచనలు, సంప్రదింపులు జరపటం ద్వారా డిపార్టుమెంట్ల ప్రాధాన్యతలు, అవసరాలను ఆర్థికశాఖ గుర్తిస్తుంది. తద్వారా ఆయా శాఖలకు నిధుల కేటాయింపుపై ఒక అంచనాకు వస్తుంది. గతేడాది ఇచ్చిన డబ్బుకు ఈసారి అదనంగా ఇవ్వాలా..? లేక తగ్గించాలా...? అనే విషయాన్ని నిర్ధారిస్తుంది. దీంతో బడ్జెట్ రూపకల్పనకు సమగ్రత, పరిపూర్ణత చేకూరుతాయంటూ ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కానీ అందుకు పూర్తి భిన్నంగా టీఆర్ఎస్ సర్కారు వ్యవహరిస్తున్నది. వివిధ శాఖలు తమ ప్రతిపాదనలన్నింటినీ ఆన్‌లైన్లో సమర్పించాలంటూ ఆర్థికశాఖ డిసెంబరులోనే జీవో జారీ చేసింది. గతంలో కూడా ఈ పద్ధతి ఉన్నప్పటికీ మంత్రులు, ముఖ్య కార్యదర్శులతో విడివిడిగా పలు దఫాలు భేటీలు నిర్వహించేవారు. కానీ ఈసారి అలాంటి వాతావరణం మచ్చుకైనా కానరావట్లేదు. పాత సచివాలయానికి తాళాలేసిన తర్వాత.. మంత్రులు, ఉన్నతాధికారులు తలోదిక్కుకు తమ కార్యాలయాలను తరలించారు. ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అరణ్య భవన్‌లో కొలువుదీరగా... ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర అధికారులు బీఆర్‌కే భవన్ నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో ఆ శాఖకు.. ఇతర డిపార్టుమెంట్లకు మధ్య ఎంతో అంతరం ఏర్పడిందని అక్కడి అధికారులు చెబుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్లో పంపిన ప్రతిపాదనలపై ఎలాంటి చర్చల్లేకుండానే బడ్జెట్ పద్దును రూపొందిస్తున్నట్టు సమాచారం. ఒకరిద్దరు మంత్రులు, ముఖ్య కార్యదర్శులు బీఆర్‌కే భవన్‌కు వచ్చి.. తమ శాఖలకు ఈసారి ఎక్కువ నిధులు కేటాయించాలంటూ చెప్పినప్పటికీ.. వారి మొరను ఆలకించిన వారే లేకపోవటం గమనార్హం. దీంతో శాఖల ప్రతిపాదనలు, వాటిపై సమాలోచనలనేవి నామ్‌కే వాస్తేగా తయారయ్యాయి.

మరోవైపు పద్దు రూపకల్పనలో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావే కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలిసింది.

IN THE COURT OF THE HON'BLE JUDGE: FAMILY COURT: CITY CIVIL COURT AT:SECUNDERABAD
GWOP NO. 04 of 2020

**Between:-**
Smt. P.Lakshmi Prasanna and another
.. Petitioners No. 1&2
AND
All Concerned
.. Respondent

**COURT NOTICE**

**To,**
**All Concerned,**

Please take Notice that the above Petitioners have filed the above GWOP No. 04/2020 against the Respondents appointment as Guardian to the Petitioner No.2, and also to Accord permission to the Petitioner No.1 to sell the share of her minor son i.e, Petitioner No.2, Property Flat bearing No. 401, Varun Enclave, Mylargadda, Secunderabad and the same stand posted on 20.02.2020 for appearance. If any one have any kind of objections or claims against the petitioners, kindly make it conveient to be present before this Hon'ble Court on 20.2.2020 at 10.30 AM personally or through an Advocate. If any fail to appear, the matter will be decided Exparte.

**BY THE ORDER OF THE HON'BLE COURT//**
**Sd/- M.B. Santosh Kumar**
**Advocate**
**House No. 3-41-1, Ashwini Nagar Coloy, West Marredpally, Secunderabad-500 026**
**Mobile No. 9391358882**

IN THE COURT OF VIIITH SENIOR CIVIL JUDGE CIVIL COURT, AT-L B NAGAR
I A NO. 813 OF 2019
O S. NO 1435 OF 2013

**Between-**
Mr. Talati Yadgiri s/Venkaiha,
**Petitioner/ Plaintiff**
**AND**
Talati Ravinder S/o T. Venkiah,
**Respondents/Defendants**

**NOTICE TO RESPONDENTS/ DEFENDANTS NO.6,7,8**

1) Mr. Avdhoot Veerbhadraiah, s/o A. Gandaiah, age- 55 years, occ buisness.
2) Mr. Avadoota Rakesh, s/o A. Veerbhadraiah, age 28 years, Occ-buisness , (1) &(2) are r/o H. No. 23-6-878/1, Rambakshi Banda, Shah Ali Banda, Hyderabad-65.
3) Mrs. Ambati Meenakshi w/o A. Krishna , age 28 years, r/o H. no. 13-6-250/3/28/A, Virat nagar, tallagadda, karwan, Hyderabad-500027.

Please take notice that the above Hon'le court has ordered notice to you through paper publication in I A no.813 of 2019 filed by petitioner/plaintiff T. Yadgiri for receiving relevant documents to substantiate his case and for marking the same as exibit.If you have any objection you can file counter through your lawyer on 11th February 2020 in the above court. You are hereby called to be present in the above court at 10.30 am, either in person or through your counsel otherwise you will be set exparte.

Date-29-1-2020

**// BY COURT ORDER //**
**Mrs. J. Sudnyata Deepak,**
**Advocate**
**Phone no-9866587183**

# మతోన్మాదం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎస్‌వీకే ట్రస్టు సీనియర్ నాయకులు సాంబిరెడ్డి**

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



ప్రజలు మతోన్మాదం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్‌వీకే ట్రస్టు సీనియర్ నాయకులు సి.సాంబిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అధినేత వీరసావర్కార్ ప్రియ శిష్యుడు నాదురాం గాడ్సే మహాత్మా గాంధీని కాల్చి చంపాడనీ, అలాంటి సిద్ధాంతాలు గలవారే ఇప్పుడు పాలకులై బుద్ధి జీవులను నిర్బంధిస్తున్నారన్నారు. ప్రపంచ చరిత్రను ఒక్కసారి పరిశీలిస్తే రక్తపాత రహితంగా సుదీర్ఘ పోరాటంతో 200 ఏండ్లనాటి బానిసత్వాన్ని బద్దలు కొట్టిన ఘనత కేవలం భారతదేశానికే దక్కిందన్నారు. ఈ ఘనతలో గాంధీ పాత్ర మరువ లేనిదని కొనియాడారు.

20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో మహాత్ముడు ముందు వరుసలో ఉంటాడని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీ జీవితాన్ని విడదీసి చూడలేమనీ, అలాంటి నాయకున్నే బ్రిటీష్ పాలకులకు తొత్తులుగా వ్యవహరించిన మతోన్మాద శక్తులు గాంధీని కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రస్టు సీనియర్ నాయకులు రఘుపాల్ మాట్లాడుతూ మన పాలకులు గాంధీని, గాడ్సేను సమానం చేసి చూస్తున్న పాలనను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.

టీపీఎస్‌కే నాయకులు, మోదుగుపూలు ఎడిటర్ భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు తప్పకుండా పాఠశాల ప్రార్థనా సమయంలో రాజ్యాంగ పఠనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీకే మేనేజర్ రమణారావు, ఎస్‌వీకే సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీని చంపిన గాడ్సే దేశభక్తుడా?

- మత విభజన కోసమే సిఎఎ
- ఆర్‌హెచ్‌పీవీ నేతలు తమ్మినేని, నారాయణ, చాడ,గోవర్ధన్, రమ
- గాంధీ విగ్రహానికి నివాళి




ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జాతిపిత మహాత్మాగాంధీని హత్యచేసిన నాథురామ్ గాడ్సే దేశభక్తుడు ఎలా అవుతారని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక (ఆర్‌హెచ్‌పీవీ) నేతలు ప్రశ్నించారు. గాడ్సే దేశభక్తుడని బీజేపీ నాయకులు పార్లమెంటులోనే మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంకోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీని పాలకులు దేశద్రోహిగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న విధానాలతో దేశం విచ్ఛిన్నమవుతున్నదని విమర్శించారు. మత విభజన కోసమే పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ను తెచ్చిందన్నారు. రాజ్యాంగ మూలాలపై మోడీ సర్కారు దాడి చేస్తున్నదని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రజాస్వామికవాదులు, ప్రగతిశీల శక్తులపైనే ఉందన్నారు. సీఏఏను ఉపసంహరించే వరకూ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని సికింద్రాబాద్‌లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద సీఏఏ, ఎన్నార్సీ, ఎన్పీఆర్‌ను వ్యతిరేకిస్తూ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక (ఆర్‌హెచ్‌పీవీ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. గాంధీ విగ్రహానికి ఆర్‌హెచ్‌పీవీ కన్వీనర్లు తమ్మినేని వీరభద్రం, చాడ వెంకటరెడ్డి, కె గోవర్ధన్, సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె రమ, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ పూలమాలవేసి నివాళులర్పించారు. 'గాంధీ హంతకులైన గాడ్సే వారసుల నుంచి దేశాన్ని కాపాడుకుందాం'అని ప్రతిజ్ఞ చేశారు.

సీఏఏపై ప్రజాచైతన్యం తేవాలి : తమ్మినేని

సీఏఏ, ఎన్నార్సీ, ఎన్పీఆర్ దేశ ఐక్యతకు ప్రమాదకరమని ఆర్‌హెచ్‌పీవీ కన్వీనర్ తమ్మినేని వీరభద్రం విమర్శించారు. సీఏఏ పేరుతో కేంద్రం మతాల మధ్య చిచ్చు పెడుతున్నదని అన్నారు. లౌకిక విలువలు మంటగలుస్తాయని చెప్పారు. నాడు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఎంత విస్తృతంగా పోరాటం జరిగిందో నేడు సీఏఏకు వ్యతిరేకంగా అంతే ఉవ్వెత్తున దేశమంతా పోరాటాలు జరుగుతున్నాయని వివరించారు. ఇప్పటికే 14 రాష్ట్రాల సీఎంలు సీఏఏను అమలు జరపబోమని ప్రకటించారని గుర్తు చేశారు. నాలుగు రాష్ట్రాలు అసెంబ్లీలో సీఏఏకు వ్యతిరేకంగా తీర్మానం చేశాయని అన్నారు. సీఎం కేసీఆర్ సీఏఏను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేస్తామనడం హర్షదాయకమని చెప్పారు. అభ్యుదయ, వామపక్ష ఉద్యమాలకు ఇది కేంద్రమని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ బీజేపీ పాలన సాగుతున్నదని విమర్శించారు. ప్రతిపక్షాల సీఎంలను పిలిచి పది లక్షల మందితో సభ జరుపుతామని కేసీఆర్ ప్రకటించారనీ, దీనికి అందరం సహకరించాలనీ సూచించారు. సీఏఏ మేధావులు, ముస్లింలకు సంబంధించిన సమస్య కాదనీ, ప్రజలందరిదనీ అన్నారు. సీఏఏ వల్ల రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకిక వ్యవస్థకు వచ్చే ప్రమాదంపై ప్రజాచైతన్యం తేవాలన్నారు.

నరేంద్ర మోడీ, అమిత్‌షా వల్లే దేశానికి, రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. ఆర్‌హెచ్‌పీవీ కన్వీనర్ కె గోవర్ధన్ మాట్లాడుతూ బీజేపీ పాలనలో రాజ్యాంగానికి ఎన్నడూ లేనివిధంగా ప్రమాదం వచ్చిందన్నారు. 130 కోట్ల మంది భారతీయులు హిందువులేనని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రకటించడాన్ని ఖండించారు. ఇది లౌకిక దేశమనీ, ఇక్కడ హిందువులు, ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైనులున్నారని గుర్తు చేశారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె రమ మాట్లాడుతూ షాహీన్‌బాగ్ ఉద్యమం ప్రభావం ఢిల్లీ ఎన్నికలపై పడుతుందని చెప్పారు. సీఏఏకు వ్యతిరేకంగా రాష్ట్రంలో జరిగే నిరసనలు, ఆందోళనలకు సీఎం కేసీఆర్ అనుమతి ఇవ్వాలని కోరారు. సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ సీఏఏకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న పోరాటాలు బీజేపీ నాయకులకు కనిపించడం లేదా?అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిజి నరసింహారావు, జాన్‌వెస్లీ, ఎం శ్రీనివాస్, పి ఆశయ్య (సీపీఐఎం), పశ్యపద్మ, ఈటి నర్సింహ్మా (సీపీఐ), ఎస్ఎల్ పద్మ, సూర్యం, హన్మేష్ (సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), శ్రీనివాస్ (సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), నర్సయ్య (టీజేఎస్), జి నాగేశ్వరరావు (ఐప్సో)తోపాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

**MARUTI SECURITIES LIMITED**
Plot No.66, Parkview Enclave, Manovikas Nagar, Secunderabad - 500 009.
CIN : L67120TG1994PLC018087
31-12-2019న ముగిసిన మూడవ త్రైమాసికం/9 నెలల కొరకు ఆడిట్‌కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాల ప్రకటన
(రూ.లక్షలలో)

| క్ర సం. | వివరాలు | ముగిసిన 3 నెలలు 31-12-2019 ఆడిట్‌కానివి | ముగిసిన 3 నెలలు 30-09-2019 ఆడిట్‌కానివి | ముగిసిన 3 నెలలు 31-12-2018 ఆడిట్‌కానివి | ముగిసిన వార్షికం 31-03-2019 ఆడిట్‌చేసినవి |
|---|---|---|---|---|---|
| 1 | కార్యకలపాల నుండి మొత్తం ఆదాయం | Nil | Nil | Nil | 0.13 |
| 2 | పన్ను తరువాత సాధారణ కార్యకలాపాలనుండి నష్టం | (3.79) | (4.10) | (7.10) | (13.53) |
| 3 | పన్ను తరువాత కాలానికి నష్టం (అసాధారణ ఐటం తరువాత) | (3.79) | (4.10) | (7.10) | (13.53) |
| 4 | సమాన వాటా మూలధనం | 500.03 | 500.03 | 500.03 | 500.03 |
| 5 | రిజర్వులు (ఇంతకుమునుపు ముగిసిన సంవత్సరానికి బ్యాలన్స్‌షీట్‌లో చూపించిన పునర్మదింపు రిజర్వు మినహాయించి) | | | | (3828.83) |
| 6 | వాటా ప్రకారం ఆదాయాలు (అసాధారణ ఐటంల ముందు) (ప్రతిది రూ.10/-) (వార్షికం కాదు) | | | | |
| | బేసిక్ (రూ): | (0.07) | (0.08) | (0.14) | (0.27) |
| | డైల్యూటెడ్ (రూ): | (0.07) | (0.08) | (0.14) | (0.27) |

గమనిక:
1. సెబి (లిస్టింగ్ మరియు ఇతర బహిర్గత అవసరాలు) రెగ్యులేషన్స్, 2015, యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బాంబే స్టాక్ ఎక్చేంజ్‌లతో త్రైమాసికం ఆర్థిక ఫలితాలకు వివరణాత్మక ఫార్మాట్ ఉంది. ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్ స్టాక్ ఎక్చేంజ్‌ల వెబ్‌సైట్ (www.bsenindia.com) లో అందుబాటులో ఉంటుంది.

Place : Secunderabad
Date : 30-01-2020

For Maruti Securities Limited
Sd/- (B. SRINIVAS)
Managing Director

## చెరువులో పడి ముగ్గురు పిల్లలు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సరదాగా చేపలు పట్టేందుకు చెరువుకు వెళ్లిన ముగ్గురు పిల్లలు అందులో పడి ప్రాణం కోల్పోయారు. ఈ ఘటన వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలో గురువారం జరిగింది., క్రిస్టియన్ కాలనీకి చెందిన ఇప్ప ప్రణయ్(8) మూడో తరగతి చదివేవాడు. 100 ఫీట్ రోడ్ క్రిస్టియన్ కాలనీకి చెందిన బరిగల నిషిత(7) ఒకటో తరగతి చదివేది. అఖిలపల్లి తనధీర్(9) నాలుగో తరగతి చదివేవాడు. ఈ ముగ్గురూ గొర్రెకుంట కట్టమల్లన్న చెరువు వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. ముగ్గురూ మునిగిపోతుండగా కట్టమల్లన్న గుడిలో ఉన్న వారు గమనించారు. చెరువు దగ్గరకు వెళ్లి ఇద్దరు పిల్లలను బయటికి తీశారు. తనధీర్ ఆచూకీ దొరక్కపోయే సరికి గజ ఈతగాళ్లతో రెండు గంటలపాటు గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం లభించింది.

**LAURUS Labs**
Knowledge . Innovation . Excellence

**Laurus Labs Limited**

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam 531 021, Andhra Pradesh, India.
Corp.Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad 500034, Telangana, India.
Tel: +91 040 3980 4333 ; Fax : +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

(CIN: L24239AP2005PLC047518)

Extract of Unaudited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter and nine months ended December 31, 2019 prepared in compliance with Indian Accounting Standards.
(₹ in millions)

| SL. No. | Particulars | Quarter ended | | | Nine months ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 31-Dec-19 | 30-Sep-19 | 31-Dec-18 | 31-Dec-19 | 31-Dec-18 | 31-Mar-19 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) |
| 1 | Total revenue from operations | 7,295.89 | 7,124.23 | 5,294.57 | 19,925.81 | 16,567.55 | 22,919.16 |
| 2 | Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items) | 817.12 | 657.72 | 227.68 | 1,668.72 | 671.83 | 1,197.52 |
| 3 | Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items) | 817.12 | 657.72 | 227.68 | 1,668.72 | 671.83 | 1,197.52 |
| 4 | Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) | 734.75 | 565.53 | 178.17 | 1,451.23 | 505.85 | 937.64 |
| 5 | Total Comprehensive Income for the period | 735.75 | 564.37 | 202.61 | 1,457.43 | 459.82 | 900.90 |
| 6 | Equity Share Capital | 1,069.14 | 1,069.14 | 1,064.37 | 1,069.14 | 1,064.37 | 1,064.37 |
| 7 | Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet | | | | | | 14,519.70 |
| 8 | Earnings Per Share (of ₹ 10/- each) | | | | | | |
| | 1. Basic : ₹ * | 6.88 | 5.31 | 1.67 | 13.61 | 4.76 | 8.83 |
| | 2. Diluted : ₹ * | 6.88 | 5.31 | 1.67 | 13.61 | 4.75 | 8.80 |

** Not annualised for quarter/nine months ended*

**Notes :**
1. Additional information on Unaudited standalone financial results for the quarter and nine months ended December 31, 2019
(₹ in millions)

| SL. No. | Particulars | Quarter ended | | | Nine months ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 31-Dec-19 | 30-Sep-19 | 31-Dec-18 | 31-Dec-19 | 31-Dec-18 | 31-Mar-19 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Audited) |
| 1 | Total revenue from operations | 7,209.92 | 7,058.55 | 5,127.76 | 19,681.10 | 16,185.11 | 22,361.48 |
| 2 | Profit before tax | 859.26 | 683.49 | 222.05 | 1,755.34 | 667.71 | 1,212.19 |
| 3 | Profit after tax | 779.52 | 595.40 | 174.82 | 1,545.22 | 510.46 | 949.94 |
| 4 | Total Comprehensive Income for the period | 779.19 | 598.27 | 196.13 | 1,554.90 | 470.29 | 919.24 |

2. The above is an extract of the detailed format of Quarterly/Nine months ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Nine months ended Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com

3. The above financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on January 30, 2020.

By order of the Board
**For Laurus Labs Limited**

Place : Hyderabad
Date : January 30, 2020

Dr. Satyanarayana Chava
Whole Time Director & Chief Executive Officer